RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సీ ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 148 పేజీలు: 08 గురువారం13నవంబర్2025

# బీహార్ ఎన్నికల్లో గెలుపు మాదే...

ప్రజా గొంతుక డెస్క్ గోడి మీడియా' చేస్తున్న తప్పుడు సర్వేలు అని ధ్వజమెత్తారు. బుధవారం తేజస్వి యాదవ్ మీడియాతో మాట్లాడారు. మంగళవారం సాయంత్రం వెలువడిన ఎగ్జిట్ పోల్స్ ఫలితాలపై స్పందిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల ఒత్తిడితో ఈ సర్వేలు వచ్చాయన్నారు. సార్ సమయంలో గోడి మీడియా బీహార్‌లోకి ప్రవేశించి చేసిన సర్వేగా పేర్కొన్నారు.నవంబర్ 14న ఫలితాలు మహాఘట్‌బంధన్‌కు అనుకూలంగా ఫలితాలు వస్తాయని.. నవంబర్ 18న ప్రమాణస్వీకారం ఉంటుందని తేజస్వి యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. రాత్రి 7 గంటలకు పోలింగ్ ముగిస్తే.. అంతక ముందే ఎగ్జిట్ పోల్స్ వచ్చేశాయని.. ఓటింగ్ ముగియకుండానే సర్వేలు ఎలా ఇస్తారని ప్రశ్నించారు.



# జాగృతితో పెట్టుకుంటే జాగ్రత్త

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు.. మాజీ ఎంపీ కవిత అధికార పార్టీ కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ ఎస్ నాయకులను తీవ్రంగా హెచ్చరించారు. రాజకీయాల్లో విమర్శలు మంచివేనని..హద్దు మీరి తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తే మాత్రం తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. "నేను ఒక్కరి నేనన్న భావన మీకు ఉండొచ్చు. కానీ, నా యాత్రలకు వస్తున్న జనాలను చూడండి. ఈ తెలంగాణ సమాజాన్నిచూడండి." అని ఆమె వ్యాఖ్యానించారు.జాగృతి సంస్థ ప్రతినిధులు తమ యాత్రకుసంబంధించి కట్టిన ఫ్లెక్సీలను కొందరు చింపేశారని .. కవిత ఆరోపించారు. ఇదంతా తమ హవాను తట్టుకోలేకేనని కవిత వ్యాఖ్యానించారు



# స్థానిక సంస్థల ఎన్నికల పై నిర్ణయం

**లోకల్ బాడీ ఎలక్షన్స్‌పై టీపీసీసీ అధ్యక్షుడు కీలక వ్యాఖ్యలు..**



ప్రజా గొంతుక డెస్క్ లోకల్ బాడీ ఎన్నికలపై మహేశ్‌కుమార్‌గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. లోకల్ బాడీ ఎన్నికలు కచ్చితంగా జరుగుతాయి. హైకోర్టు ఆదేశాలు చూస్తాం. అధిష్టానంతో మాట్లాడి ఎన్నికల పై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. రెండు మూడు రోజుల్లో సీఎం, మంత్రులతో మాట్లాడి.. స్థానిక సంస్థల ఎన్నికల పై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. బీజేపీ బీసీల రిజర్వేషన్ అడ్డుకుంటుందని ఆరోపించారు. కిషన్ రెడ్డి, సంజయ్ కనీసం కేంద్రం మీద ఒత్తిడి చేయడం లేదన్నారు.

# తప్పు చేశాను.. ఇకపై చేయను



ప్రజా గొంతుక డెస్క్ బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసులో సిఐడి ముందు నటుడు ప్రకాష్ రాజ్ విచారణకు హాజరయ్యారు.2017లో బెట్టింగ్ యాప్స్ పై నిషేధం విధించారని తెలిపారు. నిషేదం అనంతరంతాను రియలైజ్ అయ్యినట్లు తెలిపారు. ఆ తర్వాత మళ్ళీ బెట్టింగ్ యాప్స్ కి ప్రమోట్ చేయలేదన్నారు.యంగ్‌స్టర్స్‌కి కూడా అదే చెప్తున్నా.. కష్టపడి డబ్బు సంపాదించండి.. బెట్టింగ్ యాప్స్ జోలికి వెళ్లకండని సూచించారు. నేను తప్పు చేయలేదు అనడం లేదు.. తెలిసి చేసినా.. తెలియక చేసినా.. తప్పు తప్పే.. ఇకపై చేయను అని స్పష్టం చేశారు



# గ్రామానికో సర్పమిత్ర.వాలంటీర్..

ప్రజా గొంతుక డెస్క్ ప్రతి ఏడాది రాష్ట్రంలో సగటున 3,500 మంది పాముకాటుకు గురవుతుంటే, వారిలో సుమారు 350 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ భయానక పరిస్థితిని అధిగమించేందుకు సర్పమిత్ర వ్యవస్థను ప్రభుత్వం కీలక అడుగుగా చూస్తోంది. ప్రతి గ్రామంలో ఒక సర్పమిత్ర వాలంటీర్‌ను నియమించి, పాములను సురక్షితంగా పట్టుకోవడం, పాముకాటుకు గురైన వారికి ప్రథమ చికిత్స అందించడం వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. వచ్చే ఐదేళ్లలో మొత్తం 30,000 మంది వాలంటీర్లను రాష్ట్రవ్యాప్తంగా నియమించాలనే ప్రణాళికను రూపొందించారు. ఈ వాలంటీర్లకు అవసరమైన భద్రతా పరికరాలు, ప్రోత్సాహకాలు అందించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పటికే ఆదేశించారు.



# చలి పంజా..

**మరో వారం రోజులు జాగ్రత్త**

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ, ఏపీ లో చలి పంజా విసురుతోంది. మరో వారం రోజులు ఉష్ణోగ్రతలు భారీగా పడిపోనున్నాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.రెండు తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత పెరుగుతోంది. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం అంతటా చలి తీవ్రత ఎక్కువ అవుతోంది. నవంబర్ మొదటి వారంలోనే శీతల గాలులు, పొగమంచు, తక్కువ ఉష్ణోగ్రతలు ప్రజలని వణికిస్తున్నాయి.

# ప్రధాని మోడీ స్ట్రాంగ్ వార్నింగ్



ప్రజా గొంతుక డెస్క్ ఢిల్లీ పేలుడు బాధితులను ప్రధాని నరేంద్ర మోడీ పరామర్శించారు.ఎయిర్ పోర్టు నుంచి నేరుగా ఆసుపత్రికి చేరుకున్నారు.ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనలో గాయపడిన క్షతగాత్రులను పరామర్శించారు. ప్రస్తుతం 16 మంది క్షతగాత్రులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.కాగా, ఎర్రకోట ఘటనపై భూటాన్ వేదికగా ప్రధాని మోడీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఢిల్లీ పేలుడు కుట్రదారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం13నవంబర్2025

# తెలంగాణ సాహిత్య కెరటం అందెశ్రీ కికళారవళి నివాళి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కళారవళి అందెశ్రీ కి నివాళి సమావేశం కళారవిళి కమిటీ అధ్యక్షులు నీలి నందు చర్ల అధ్యక్షతన జరిగిన సమావేశంలో అందెశ్రీ మృతి తీరనిలోటు నందుడాక్టర్ అందె శ్రీ మరణం సాహిత్య లోకానికి తెలంగాణ సమాజానికి తీరని లోటు అని తన సంతాపసందేశంలోతెలిపారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న గౌతమి నవ్య సాహితిఅధ్యక్షులు,చింతూరు వెంకట్రావు మాట్లాడుతూ ప్రముఖ కవి,జయజయహేతెలంగాణ,ఉద్యమ గీత రచయిత డాక్టర్ అందె శ్రీ మరణం తెలంగాణ సాహితీ అభిమానులకుతీవ్రవఆవేదననుమిగిల్చింది.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాంస్కృతిక ఉద్యమంలో కవిగా తన పాటలతో సాహిత్యంతో కీలక పాత్ర పోషించిన అందెశ్రీ సాహితీ జీవన వికాసానికి సామాజిక చైతన్యానికి చుక్కానిగా నిలబడి, ఉద్యమానికి ఎంతో దోహదం చేసింది.అని అందెశ్రీని కొనియాడారు,మట్టి మనిషి మహాకవి అయిన వైనం దొడ్డి తాతారావు.ప్రముఖ కవి గాయకుడు అందెశ్రీ అకాల మృతి పట్ల టిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మహోద్యమానికి అందెశ్రీ గొప్ప సాహిత్యాన్ని అందించి, అందులో ప్రధాన పాత్ర పోషించారని తన సంతాప సందేశంలో వెలుబుచ్చారు.అందెశ్రీ పేరు చెప్పగానే అందరి నోటా వినిపించే గేయం జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం, మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు ఈ రెండు పాటలు జనజీవనశైలిని తెలంగాణ చైతన్యాన్ని రగిలించాయి, నేటి రోజుల్లో మనిషి ఎలా ఉండాలో సాటి మనిషి తో ఎలా నడుచుకోవాలో ఈ గీతం తెలియజేస్తుంది.మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు అనే పాటను పాడి అందెశ్రీ తో తనకున్న పరిచయాన్ని తన పుస్తకమును చదివి మధ్య రాత్రి ఫోన్ చేసి అభినందించిన విషయాన్ని గుర్తుచేసుకొని కన్నీటి పర్యంతమయ్యారు.ఈ సమావేశానికి విచ్చేసి పలువురు ప్రముఖులు అందెశ్రీకి అంజలి ఘటించారు.ఈ సమావేశానికి ప్రముఖ కవులు తెలంగాణ సాహితి భద్రాచలం శాఖ సారధి తాతోలు దుర్గా చారి,కళారవళి అధ్యక్షులు నీలి నందు,బి ఆర్ఎస్ కన్వీనర్ దొడ్డి తాతారావు,స్థానిక కవి తంగేళ్లపల్లి శంకరాచారి,కళా రవళి గౌరవ సలహాదారు చింతూరు వెంకటరావు,కవి,ఆర్ఎంపీ డాక్టర్ కళా రవళి మీడియా ప్రతినిధి బత్తుల వెంకటేశ్వర్లు,పలువురు నివాళి అర్పించి అంజలి ఘటించారు.



# ఎమ్మెల్యే ను కలిసిన భగత్ సింగ్ నగర్ నూతన కార్యవర్గం

కుత్బుల్లాపూర్ నవంబర్ 12 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 – చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... భగత్ సింగ్ నగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు కలిసి కట్టుగా ఉంటూ కాలనీ లోని సమస్యలను పరిష్కరించుకుంటూ కాలనీ ప్రగతి వైపుగా పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రషీదా మహమ్మద్ రఫీ, నూతన అధ్యక్షులు నరేందర్ గౌడ్, కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, బీసు వెంకటేష్, రామకృష్ణ, వెంకట్ రెడ్డి, శ్రీధర్, నాగభూషణం,శివ పాటిల్, నర్సింహా, కృష్ణ రెడ్డి,ముప్పిడి నర్సింహా, మల్లేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# జగద్గిరిగుట్ట కృషి ఆటో స్టాండ్ నూతన కార్యవర్గం

కుత్బుల్లాపూర్ నవంబర్ 12 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ%శీ% జగద్గిరిగుట్ట 126 డివిజన్ పరిధిలో కృషి ఆటో యూనియన్ ఎలక్షన్ లో పాల్గొన్న వారి లో గెలుపొందిన ప్రెసిడెంట్ కపిల్ హ్యాట్రిక్ విజయం గెలుపొందారు. క్యాషియర్ గా ఉపేందర్ గెలుపొందారు. గెలుపొందిన సందర్భంగా ఆటో యూనియన్ గ్రూప్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు కృషి ఆటో యూనియన్ సభ్యులకు ఎప్పుడు ఏ ఆపద వచ్చినా మేము ముందు ఉంటామని హామీ ఇచ్చారు.

# వణికించే చలి మొదలైంది నిరాశ్రయులకి చేయూతనిద్దాం.. అమీర్ అలి ఫౌండేషన్





నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:12 గత కొన్ని సంవత్సరాలనుండి బస్టాండ్ ఆవరణలో పడుకున్న వృద్ధులకి యాచకులకి దుప్పట్లు బోజనం అందిస్తూ ఆనారోగ్యంతో భాదపడుతున్నా నిరుపేద కుటుంబాలకు చిరు సహాయం గా బియ్యం నిత్యవసర సరుకులు అందిస్తూ సమాజం మనకేం ఇచ్చింది అని కాకుండా సమాజానికి మనమేం చెయ్యగలం అనే సంకల్పం తో వివిధ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూన్నా అమీర్ అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలికాలం తీవ్రత తో బస్టాండ్ ఆవరణలో షటర్స్ ముందు పడుకున్న వృద్ధులకి నిస్సహాయులకి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది ప్రతి ఒక్కరు మానవత్వం తో మీ చుట్టూ పక్కన ఉన్న నిరాశ్రయులకి వృద్ధులకి మీ వంతు సహాయం అందించాలని అమీర్ అలి ఫౌండేషన్ సభ్యులు కోరారు

# ప్రజానాట్యమండలి మండల అధ్యక్ష కార్యదర్శులు ఎన్నిక



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): ప్రజానాట్యమండలి మర్రిగూడెం మండల మూడో మహాసభ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ఆధ్వర్యంలో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . మండల అధ్యక్షుడిగా గడ్డం రాంబాబు , ప్రధాన కార్యదర్శిగా ఏర్పుల ఎల్లయ్య, ఉపాధ్యక్షులుగా బరిగల కృష్ణ , గుమ్మని మంగమ్మ , సహాయ కార్యదర్శులుగా రజిత, దామర శివ కోశాధికారిగా ఏర్పుల కవిత మరో ఆరుగురు సభ్యులతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రజానాట్యమండలి ఉద్యమా బాధ్యతగ పనిచేస్తామని గుర్తించిన జిల్లా కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రజానాట్యమండలి ఉద్యమానికి శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తామని కళాకారుల సమస్యల పైన పని చేయడానికి ముందు ఉంటామని వారు తెలియజేశారు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక

## వసతులు కల్పించాలి ఏఐఎస్ఎఫ్ డిమాండ్

– ఫిట్నెస్ లేని బస్సులపై చర్యలు తీసుకోవాలని సిపతి వినయ్ డిమాండ్ ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి:ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేసి, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని ఏఐఎస్ఎఫ్ మండల సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల విద్యాధికారికి



వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా సమితి సభ్యులు, ధర్మసాగర్ మండల కార్యదర్శి సిపతి వినయ్ మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సబ్జెక్ట్ టీచర్ల స్థానాలను భర్తీ చేయాలని, పాఠశాల శుభ్రత కోసం శాశ్వత అటెండర్ లేదా స్కావెంజర్ నియామకం జరగలేదని, దీనివల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.అలాగే కొన్ని పాఠశాలల్లో కాంపౌండ్ గోడలు లేకపోవడం వల్ల పందులు, బర్లు, గొర్రెలు తిరుగుతున్నాయి, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి పాఠశాలలకు వెంటనే నిధులు మంజూరు చేసి ప్రహరీ గోడలు నిర్మించాలని కోరారు. అదేవిధంగా మరుగుదొడ్లు, గ్రంథాలయం, తాగునీటి సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని వివరించారు.వినయ్ ఇంకా మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపారంగా మార్చుకున్నాయి. జీవో నెంబర్ 42 ప్రకారం ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి. ఫిట్నెస్ లేని బస్సులు నడుస్తున్నాయి, క్వాలిఫైడ్ టీచర్లు లేని పాఠశాలలు కొనసాగుతున్నాయి. ఈ అంశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం, అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, రితీష్, విజయ్, సురేష్, రాజు, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు....

# నేడు తాలిపేరు మూడవ జోన్ రైతులతో సమావేశం

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: తాలిపేరు ప్రాజెక్టు ఎడమ కాలువ మూడవ జోన్ అనగా నడికుడి రెగ్యులేటర్ పరిధిలోని రైతులతో గురువారం దుమ్ముగూడెం మండల పరిధిలోని నరసాపురం రైతు వేదిక భవన్లో సమావేశం ఏర్పాటు చేయడమైనదని కాంగ్రెస్ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు లంక అబ్బులు తెలిపారు. తాలిపేరు ప్రాజెక్టు ఎడమ కాలువ పై చేపట్టవలసిన పనులు, రెండవ పంటకు నీటిని అదించేందుకు చేపట్టవలసిన చర్యలు తదితర అంశాలపై రైతులతో చర్చించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేయడమైనదని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పాల్గొంటారని కావున గురువారం ఉదయం 10 గంటలకు నరసాపురం రైతు వేదిక భవన్లో ప్రారంభమయ్యే ఈ సమావేశానికి మూడవ జోన్ పరిధిలో గల రైతులందరూ హాజరు కాగలరని లంక అబ్బులు విజ్ఞప్తి చేశారు.

# ఒకేసారి రెండు కేంద్ర ప్రభుత్వ

## ఉద్యోగాలు సాధించిన ధారావత్ భావ్ సింగ్



అభినందించిన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు నాగు నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- ఒకేసారి రెండు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలను సాధించి విశేష ప్రతిభ కనబరిచిన ధారావత్ భావ్ సింగ్‌ను ఆయన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు నాగు నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందూలాల్, తండా ప్రజలు ఘనంగా అభినందించారు.మరిపెడ మండలంలోని తానంచర్ల ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలోని అముదాలగడ్డ తండాకు చెందిన ధారావత్ భారతి లక్ష్మ దంపతుల రెండవ కుమారుడు భావ్ సింగ్ చిన్నగూడూరు మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ హై స్కూల్లో గిరిజన వసతిగృహంలో ఉంటూ పదవ తరగతిలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులయ్యాడు. గిరిజన కోటాలో బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికై ఇంజనీరింగ్ పూర్తిచేశాడు. ఉన్నత స్థాయి ఉద్యోగాన్ని సాధించాలన్న లక్ష్యంతో హైదరాబాద్‌లో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యాడు. పట్టుదలతో కృషి చేసిన ఫలితంగా రైల్వే శాఖలో జూనియర్ ఇంజనీర్ (జైఈ)గా, అలాగే నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్.టీ.పి.సి)లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ)గా రెండు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎంపికయ్యాడు.ప్రస్తుతం చత్తీస్గఢ్ రాష్ట్రంలోని కోర్బా ప్రాంతంలో విధులు చేపట్టిన భావ్ సింగ్ విజయం పట్ల ఆయన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, పాఠశాల మిత్రులు, తండావాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# బోడుప్పల్ అభివృద్ధి పనులు పరుగులు పెట్టిస్తున్న బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్



మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధలో పదవితో సంబంధం లేకుండా అభివృద్ధి పనులను మన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ విజయవంతంగా పూర్తి చేయడం జరుగుతున్నది.ఈ సందర్భంగా మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మాట్లాడుతూ అభివృద్ధి భాగంగా 3వ డివిజన్ లో రాఘవేంద్ర హొటల్ నుండి ఎంఎల్ఆర్ కాలనీ రోడ్ నెం1 వరకు1 కోటి రూపాయల నిధులతో డ్రైనేజీ పనులకు ప్రారంభించడం జరిగినది. రానున్న రోజుల్లో బోడుప్పల్ సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తో పాటు బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్ గౌడ్, స్థానిక మాజీ కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్ , మాజీ కార్పొరేటర్లు సుమన్ నాయక్ , కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, కోఆప్షన్ బ్రహ్మన్న గౌడ్, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు కొత్త ప్రభాకర్ గౌడ్, కుర్రి శివ శంకర్ గౌడ్, యాదయ్య , అధికారులు ఏ.ఈ రాకేష్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మినీ వాటర్ ట్యాంక్ ఏర్పాటు

## చెయ్యాలని గ్రామీణ వైద్యుడు ఎమ్మెల్యే కి వినతి



రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన 42 కుటుంబాలు గత కొన్ని సంవత్సరాల నుండి నీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మినీ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి ఈ సమస్యకు పరిష్కారం చూపవలసిందిగా భూపతిపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ కళాకారుడు సమాజ సేవకులు గ్రామీణ వైద్యుడు నలువల రాము ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేయడం జరిగింది . దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలో ఈ నీటి సమస్యకు పరిష్కారం చూపుతానని వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నం చేస్తామని మాట ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో 42 కుటుంబాల సంబంధించిన ప్రజలు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభను జయప్రదం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెంజిల్లా కొత్తగూడెం భారత విప్లవద్యమ నిర్మాత ప్రతిఘటన పోరాట రూపశిల్పి అమరుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41 వర్ధంతి సందర్భంగా ఆయన రాసిన రచనలను పుస్తకావిష్కరణ రూపంలో నవంబర్ 19న సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాదులో జరుగు సభను జయప్రదం చేయాలని కోరుతూ కొత్తగూడెంలో పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది.పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఆవునూరి మదు మాట్లాడుతూ భూమి భుక్తి ఈ దేశ విముక్తి కోసం అణగారిన వర్గాల కోసం కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి విప్లవోద్యమంలో అడుగుపెట్టి ఉన్నత చదువును ఉన్నత కుటుంబాన్ని ఉన్నత పదవులను వదిలిపెట్టి ఈ విప్లవోద్యమంలో పనిచేశాడు ఎక్కడో కర్నూల్ లో జన్మించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పగిడేరులో తన ఉద్యమాన్ని నడిపించాడు.వేలాదిమంది పేదలకు భూమిని పంచిపెట్టాడు తను ఎంచుకున్న ప్రతిఘటన పోరాట లైను ముందుకు తీసుకెళ్లాడు.1952 లో నందికొట్కూర్ శాసనసభ నియోజకవర్గానికి పోటీ చేసి గెలిచి పార్టీ పిలుపుమేరకు రాజీనామా చేసి ప్రతిఘటన ఉద్యమంలో ప్రయాణం కొనసాగించాడు.తను ఏజెన్సీ జీవితంలో తుపాకీ చేత పట్టుకొని పేద ప్రజలకు అండగా నిలబడుతూ ఎన్నో రచనలు ఉపన్యాసాలు చేశాడు.నవంబర్ 9న అమరుడైనాడు ఆయన 41 వర్ధంతి సందర్భంగా ఆయన ప్రతిఘటన పోరాటంలో పనిచేస్తూ చేసిన రచనలు ముఖ్యమైనవి తన 41వ వర్ధంతి సందర్భంగా పుస్తక రూపంలో తీసుకురావాలని న్యూడేమోక్రసీ కేంద్ర కమిటీ భావించింది.అందులో భాగంగానే ఈ పుస్తకావిష్కరణ సభను 41 వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం నందు జరుగుతున్న సభను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదంచేయాలనిపిలుపునిచ్చారు.ఈ పుస్తకావిష్కరణకి ముఖ్య వ్యక్తులుగా కేంద్ర రాష్ట్ర కమిటీ నాయకులు వీకే పటోలే వేములపల్లి వెంకటరామయ్య సాదినేని వెంకటేశ్వరరావు పి ప్రసాద్ జేవి చలపతిరావు బి ప్రదీప్ చిట్టి పాటి వెంకటేశ్వర్లు ఆవునూరి మధు టి శ్రీనివాస్ టి సుధాకర్ సంధ్య గోవర్ధన్ ఝాన్సీలు పాల్గొని ప్రసంగిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుపాకుల నాగేశ్వరరావు ఎస్ కే ఉమర్ జిల్లా నాయకులు పొడుగు నరసింహారావు తోడేటి నాగేశ్వరరావు ముసలి సతీష్ కోరం సీతారాములు కల్తి వెంకటేశ్వర్లు సుభద్ర ఉమా మేస్ గోపాల్ స్వర్ణపాక నాగేశ్వరావు మోకాల రమేష్ అరెం నరేష్ పూనేం రంగయ్య అటికం శేఖర్ బత్తిని సత్యం తదితరులు పాల్గొన్నారు.



# టీఆర్టీఎఫ్ 80 వసంతాల వేడుకల పోస్టర్ ఆవిష్కరణ

నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:12ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి ప్రభుత్వం కృషి టీఆర్టీఎఫ్ 80 వసంతాల వేడుకల పోస్టర్ ఆవిష్కరణలోరాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిరాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని మినిస్టర్ క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్టీఎఫ్) 80 వసంతాల అభ్యుదయోత్సవ వేడుకల విద్యాసదస్సు పోస్టరును ఆవిష్కరించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఏపీటీఎఫ్ గా, రాష్ట్ర అవతరణ అనంతరం టీఆర్టీఎఫ్ గా మొత్తంగా ఉపాధ్యాయ మరియు విద్యారంగ సేవలో 80 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా టీఆర్టీఎఫ్ కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ విద్యాసదస్సు విజయంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి తగు సూచనలు కోరుతూ విద్యాకమీషన్ ను ఏర్పాటు చేసిందని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రుల కోరిక మేరకు ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించామని, నియోజకవర్గ కేంద్రాలలో కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. నల్లగొండ జిల్లాలో సైతం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని అన్నారు. ఉపాధ్యాయులు సైతం ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా వృత్తి పట్ల పునరంకితమై పనిచేయాలని అన్నారు.టీఆర్టీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నిమ్మనగోటి జనార్ధన్, తరాల పరమేశ్ యాదవ్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుమ్ముల మోహన్ రెడ్డి,మంత్రి పిఏ మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి ముప్పిడి మల్లయ్య, జిల్లా సలహాదారులు తంతెనపల్లి సైదులు, జిల్లా అధ్యక్షులు నంద్యాల మోహన్ రెడ్డి,మాజీ మండల విద్యాధికారి జలంధర్ రెడ్డి, కట్టంగూర్ మండల అధ్యక్షులు చిట్టబోయిన లింగయ్య, తిప్పర్తి మండల అధ్యక్షుడు సూర్యనారాయణ, మాడ్గులపల్లి మండల ప్రధాన కార్యదర్శి కొమరాజు జగన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తేగడ గ్రామపంచాయతీ పరిధిలోగల జంగాలపల్లి గ్రామం లో సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశం జరిగింది ఈ సమావేశంలో జంగాలపల్లి గ్రామ పెద్దలు వానరాశి సారయ్య వానరాశి జంపయ్య లు మాట్లాడుతూ సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి వెంకటేశ్వరరావు మండల నాయకులు అడ్డగర్ల తాతాజీ కోటి ముత్యాలరావు మిగతా కొందరు నాయకులు, సిపిఐ పార్టీ వంద రోజుల కార్యక్రమంలో భాగంగా ఖమ్మంలో మహాసభ జరుగుతుందని పండ్ క్యాంపియన్ కి మీగ్రామంలోకి వచ్చినాము.ఆనీ ఆ సందర్భంగా గ్రామస్తులం అందరం కూడా ఉన్నాము ఆ సందర్భంలో అందరి పేర్లు అడిగారు సమస్యల గురించి అడిగారు అయినామేము ఎటువంటి పండ్ వారికి చెల్లించలేదు కానీ దీనిని ఆసరాగా తీసుకొని మమ్మల్ని బదనాం చేసే విధంగా. సిపిఎం పార్టీలో ఉన్న మమ్మల్ని సిపిఐ పార్టీలో 35 కుటుంబాలు చేరాయని వారు ప్రతిగా ప్రకటన ఇవ్వడం సరైనది కాదని, వాన రాశి జంపయ్య వాన రాశిసారయ్య ఆన్నారు మేము గత 20 సంవత్సరాల నుండి మా గ్రామస్తులం అందరం సిపిఎంపార్టీలోనే ఉన్నామని ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నామని అదేవిధంగా ఈ గ్రామంలో ఉన్నటువంటి కుటుంబాలు 20 కుటుంబాలు మాత్రమే ఉన్నాయి కానీ 35 కుటుంబాలు అని చెప్పడం అనేది సరైన విధానం కాదు అని మేము పత్రికా ముఖంగాతెలియజేస్తున్నాము.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చ రామారావు మాట్లాడుతూ గత 20 ఏళ్ల నుండి ఇక్కడున్నటువంటి గ్రామ ప్రజలు సిపిఎం పార్టీలోనే ఉన్నారని అదేవిధంగా ఈ గ్రామ సి.పి.ఎం పార్టీ ఆధ్వర్యంలోనే నిలిచిందని ఇక్కడ ఉన్నటువంటి సమస్యలు కరెంటు సమస్యలు రేషన్ కార్డులు సమస్యలు ఇందిరమ్మ ఇండ్ల సమస్యలు ఇంకా అనేకం ఉన్నాయని వీళ్లు సంచార జీవులు అనే ఆలోచనతో వీళ్లకు ఎటువంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇచ్చే విధంగా చేయడం లేదనీ ఎన్నో సందర్భాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో కలెక్టర్ ఆఫీసులలో చెప్పడం జరిగిందని ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా సి.పి.ఎం పార్టీ మండల నాయకులు జోన్ కన్వీనర్ బందెల చంటి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇటిక్యాల ఉన్నత పాఠశాలలో బాల్యం వివాహాలపై అవగాహన సదస్సు..

బేటీబచావో బేటీ పఢావో కేంద్రప్రభుత్వ పథకం బాలబాలికలకు వజ్రాయుధం...జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ గంగాధర్... ప్రజా గొంతుక న్యూస్ రాయికల్రాయికల్ మండలంలోని ఇటిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో, గ్రామపంచాయతీ ఆవరణలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ అధ్యక్షతన బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా బాలల పరి రక్షణ విభాగం సోషల్ వర్కర్ గంగాధర్ పాల్గొని మాట్లాడుతూ బాల్య వివాహాలపై గ్రామ ప్రజలకు గ్రామ





పెద్దలకు, స్కూల్ లోని పిల్లలకు అవగాహన కల్పించారు. స్కూల్లో పిల్లలకి బాల్య వివాహ చట్టం- 2006, పోక్సో చట్టం -2012,మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు పై, బాల్య వివాహాల నిరోధక చట్టం- 2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయికి 21 సంవత్సరంలోపు అబ్బాయికి వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని అందుకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడునని అదేవిధంగా బాల్యవివాహాల వల్ల పిల్లలకు భవిష్యత్తులో మానసిక శారీరక ఎదుగుదల ఆగిపోతుందని అలాగే ప్రభుత్వం నుంచి ఇచ్చే ప్రోత్సాహాలు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ వంటి పథకాలు వర్తించవని, గ్రామపంచాయతీ పరిధిలో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి పిల్లల సమస్యల గురించి చర్చించి పిల్లలకు సమస్య ఉంటే ఈ కమిటీ దృష్టికి తీసుకురావాలని కోరారు. బాల బాలికలు మత్తు కి బానిస కావద్దని, మొబైల్ ఫోన్స్ కి దూరంగా ఉండాలని అలాగే 18 సంవత్సరాల లోపు బాలబాలికలకు రక్షణ సంరక్షణ అవసరమైన పిల్లల కొరకు 24 గంటలు పనిచేసే ఉచిత అత్యవసర ఫోన్ సేవా సౌకర్యం చైల్డ్ హెల్ప్ లైన్1098 పోలీస్ 100, సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చివరగా బాల్య వివాహాలు లేని భారతదేశ కోసం ప్రతిజ్ఞ చేయించారు. బేటీ బచావో భేటీ పఢావో కేంద్రప్రభుత్వ బాలబాలికలకు వజ్రాయుధం లాంటిదని అన్నారు. అనంతరం పాఠశాల గోడలపై బాల్య వివాహాల అవగాహన కు సంబంధించిన గోడ పత్రికను అతికించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్, ఆశావర్కర్లు, మహిళా సంఘాల ప్రతినిధులు, హెల్త్ వర్కర్స్, విఓఏలు, విఏఓలు, పంచాయితీ కార్యదర్శి తోట రాజేష్, రిపోర్టర్ అనుపురం లింబాద్రి గౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మన్ తాలుక లావణ్య, ఆర్.యు.పి.పి రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, గాజెంగి రాజేశం, హన్మంతరావు, ఎద్దండి రమేష్, శ్రీలత, నీరజ, ముజాహిద్, గ్రామ పెద్దలు, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు నిర్మించి ఇవ్వాలి:



సిపిఎం చందూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య చందూరు,మర్రిగూడ): చందూర్: అర్హులైన జర్నలిస్టులకు నివేశ స్థలాలను సంబంధించి పాలసీ ప్రకటించి ఇండ్ల స్థలాలు లేని వారికి ఇండ్ల స్థలాలు, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం చందూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. మంగళవారం చందూరు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు జీతభత్యాలు లేకుండా 24 గంటలు నిద్రాహారాలు మాని ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్నారన్నారు. జర్నలిస్టులు ఆర్థికంగా అభివృద్ధి చెందడం లేదని, జర్నలిస్టులకు ఆరోగ్య భద్రత లేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. జర్నలిస్టు మరణిస్తే వారి కుటుంబాలకు మీడియా అకాడమీ ద్వారా లక్ష రూపాయలు మాత్రమే అని అవి కూడా కొంతమందికి మాత్రమే అందించి చేతులు దులుపుకుంటున్నారని, వారి కుటుంబాలకు పది లక్షలు ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు మరణిస్తే వారి భార్యలకు నెలకు 5000 పెన్షన్ ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వంఅర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. అర్హులైన జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# అమరవాయిలో సమస్యల తిష్ట



- పాఠశాలలో కంప్యూటర్ ఉన్నా ఇన్స్ట్రక్టర్ లేని దుస్థితి. – జలమయమైన స్మశాన వాటిక. – ఎస్సీ కాలనీలో అస్తవ్యస్తంగా మారిన రహదారి. – నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్ ను నియామకం. – అమరవాయి గ్రామాన్ని సందర్శించిన...ఎన్ హెచ్ పి ఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ :మండలంలోని అమరవాయి గ్రామంలో సమస్యలు తిష్ట వేశాయని సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ అన్నారు. బుధవారం నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులతో కలిసి అమరవాయి గ్రామాన్ని సందర్శించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి నెలకొన్న సమస్యలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామంలో సమస్యలు తాండవిస్తున్నాయని, ప్రాథమిక పాఠశాలలో 250 మంది విద్యార్థులకు కేవలం ఇద్దరు మాత్రమే పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తున్నారని, అలాగే కంప్యూటర్ వసతులు ఉన్నా ఇన్స్ట్రక్టర్ లేని దుస్థితి నెలకొందని, తెలిపారు. ఉపాధ్యాయుల కొరతను వెంటనే భర్తీ చేయాలన్నారు. స్మశాన వాటిక జలమయమై కుంటను తలపిస్తోందని దీంతో శవాన్ని మోస్తూనే గుంతలో ఉన్న నీరు మొత్తం తోడి శవాన్ని పూడ్చి అంత్యక్రియలు నిర్వహించాల్సిన దుస్థితి చాలా దారుణంగా ఉందన్నారు. ఎస్సీ కాలనీలో మంగపేట, అడవి రావులచెరువు, సద్దనోనిపల్లి మూడు గ్రామాలకు వెళ్లే రహదారి వాహనదారులకు,పాద రక్షకులకు మోకాలి లోతు మురుగు నీరు చేరడంతో కుంటను తలపిస్తోందని, అలాగే బీసీ కాలనీలో మురుగు నీరు నిల్వ ఉండటంతో దుర్వాసన వెదజల్లుతుందని, వెంటనే మురుగును తొలగించాలని కోరారు. నడిగ డ్డ హక్కుల పోరాట సమితి తరపున ప్రాథమిక పాఠశాలలో కంప్యూటర్ (ఇన్స్ట్రక్టర్) బోధకుడిని నియమించినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి లవన్న, జిల్లా నాయకులు వెంకట్రాములు, మల్దకల్ మండల అధ్యక్షుడు బి.విష్ణు, మండల నాయకులు లక్ష్మన్న, భూపతి నాయుడు, గోపాల్, మీసాల కిష్టన్న, కేపీ రామకృష్ణ, రమేష్, గోపాల్,అడివి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి -తల్లాడ స్థానిక సిపిఎం ఆఫీసులో పార్టీ మండల కమిటీ సమావేశం

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ స్థానిక సిపిఎం ఆఫీసులో పార్టీ మండల కమిటీ సమావేశం రాజబోయన సైదులు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో డివిజన్ కార్యదర్శి సేలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని నేటికి 23 నెలలు 700 రోజులు అయినా నేటికీ అమలు కాలేదని గత బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిన మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా ప్రజలను మోసం చేస్తుందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో ప్రజల తరఫున ఇచ్చిన హామీలు అమలు అయ్యేవరకు పోరాటానికి సిపిఎం పార్టీ సిద్ధంగా ఉందని అన్నారు గ్రామాల్లో సమస్యలు పేరుకుపోయాయని వెంటనే స్థానిక ఎన్నికలను నిర్వహించి గ్రామాల్లో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు నల్లమోతు మోహన్ రావు పులి కృష్ణయ్య సేలం పకీరమ్మ మన్నేపల్లి రామారావు చల్లా నాగేశ్వరరావు షేక్ మస్తాన్ పారసాని వెంకటయ్య పాటిబండ్ల సత్యనారాయణ గండమాల ఆనందరావు కట్టా దర్గయ్య అనుమల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# రైస్ మిల్ ఆపరేటర్స్ కి కనీస వేతనం

## 26వేల రూపాయలు చెల్లించాలి కొప్పుల శంకర్

సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డిమాండ్ చేశారు ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు పీఎఫ్ ఈఎస్ఐ, ప్రమాద బీమా సదుపాయాలు అన్ని రకాల కార్మికులకు అమలు చేయాలి. కొన్ని మిల్లులలో కేవలం యజమాన్యాలు,గుమస్తాలు ఆపరేటర్లుకు మాత్రమే చెల్లిస్తున్నారు, ఇతర రంగాలలో పనిచేసే హమాలీ, వాచ్మెన్ దినసరి,కూలీలకు, బర్ధన్ రీపైర్, లాంటి, కార్మికులకు, మిల్లులలో పిఎఫ్ చెల్లించడం లేదు, ఒకవేళ చెల్లించిన చట్టబద్ధంగా కనీస వేతన%శీ% మీద చెల్లించకుండా యజమానులు ఇష్టానుసారం చెల్లిస్తున్నారు. గత 20-30 సంవత్సరాలు పనిచేసిన కార్మికుడికి దిగిపోతే, చేతకాని టైంలో భరోసా కోసం ఉండే హక్కులను యజమాన్యాలు నిర్వీర్యం చేస్తున్నాయి.బీహార్ వలస కార్మికులను తీసుకువచ్చి స్థానిక కార్మికులకు, తక్కువ వేతనాలు చెల్లిస్తూ, వారికి ఎలాంటి భద్రత లేకుండా అలాగే వచ్చిన వలస కార్మిక చట్టం అమలు చేయకుండా, అటు ఇతర రాష్ట్రాల కార్మికుల శ్రమ దోపిడీ గురి చేస్తున్నారని ప్రభుత్వం కార్మిక శాఖ తరపున వలస కార్మికుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, ఆ కార్మికులను కూడా కార్మిక శాఖ పరిధిలో నమోదు చేయించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని మీనట్లయితే సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహించి ఇతర రాష్ట్రాల కార్మికులను కూడా యూనియన్ పరిధిలోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బైరం సమ్మయ్య, అడెపు రాజనర్సు, గడ్డం శోభన్, సుమ రవి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదంచేయండి.

సిఐటియు తెలంగాణ యునైటెడ్ హెల్త్ అండ్ ఎంప్లాయిస్యూనియన్(సీఐటీయు అనుబంధం)నాలుగ రాష్ట్ర మహాస భలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జోగులాంబ గద్వాల




జిల్లా కార్యదర్శి బి. బీచుపల్లి పిలుపునిచ్చారు బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మహాసభల వాల్ పోస్టర్ ను విడుదల చేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో ఈనెల 18న వైద్య ఆరోగ్య రంగంలో పనిచేస్తున్న తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ నాలుగవ రాష్ట్ర మహాసభలు జరుగు తున్నాయనితెలిపారు.మహాసభలలో వైద్య, ఆరోగ్య రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలపై గత మూడు సంవత్సరాలలో చేసిన పోరాటాలు చర్చించుకుని, భవిష్యత్తు ఉద్యమాలకు రూపకల్పన చేసుకుంటామని అన్నారు. వైద్య ఆరోగ్య రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అందర్నీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అవుట్సోర్సింగ్ ఏజెన్సీలు ప్రతినెల సక్రమంగా జీతాలు,పియఫ్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇప్పటికీ 104 ఉద్యోగులకు ఏడు నెలలు, స్టాఫ్ నర్స్ లకు నాలుగు నెలలు నుండి వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని విమర్శించారు.ఇప్పటికే వైద్య ఆరోగ్య శాఖలో ఖాళీగా ఉన్నటువంటి పోస్టులు భర్తీ చేయకపోవడంతో అదనపు పనిభారాలతో ఉద్యోగులు తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారని విమర్శించారు. నర్సింగ్ ఆఫీసర్ కు 010 ద్వారా ట్రెజరీ నుండే జీతాలు ఇవ్వాలని, సీనియార్టీ ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మహాసభలలో ఉద్యోగ కార్మిక సమస్యలపై సమగ్ర చర్చ జరిపి భవిష్యత్తు పోరాటాలు రూపొందిస్తామని అన్నారు.రాష్ట్ర మహాసభలకు జిల్లాలోని వైద్య ఆరోగ్య రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మణికంఠ,శివ,హరి, శేఖర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# తల్లాడ లో ఘనంగా అయ్యప్ప నేల పడిపూజ

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు శ్రీ వెంకట సత్యనారాయణ రైస్ ఇండస్ట్రీస్ లో నేల పడి నిర్వహించి స్వాములకి బిక్ష ఏర్పాటు చేసిన పసుమర్తి. కాశీ విశ్వనాద్ తల్లాడ కొత్తగూడెం రోడ్ నందు గల శ్రీ వెంకట సత్యనారాయణ రైస్ ఇండస్ట్రీస్ పసుమర్తి.చిన్న భద్రయ్య కుమారులు కాశీ విశ్వనాథ్, సత్యనారాయణ,బుధవారం మిల్లు లో అర్చకులు మణి కంఠ స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప నేల పడి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.స్వాములు భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది స్వాములకి మరియు వచ్చినటువంటి అయ్యప్ప భక్తులకి బిక్ష ఏర్పాటు చేయడం జరిగింది.మాల ధరించిన స్వాములు అందరూ,ఆ కుటుంబానికి ఏ ల్లప్పుడు అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమం లో గురు స్వాములు ఈలప్రోలు. లాలయ్య స్వామి, పొన్నెం. శ్రీకాంత్ స్వామి, వెంకట్ స్వామి, కొమ్మినేని. రామయ్య, ధూపాటి. భద్ర రాజు,నరేష్ రాజు,స్వామి, వేమిశెట్టి. దిలీప్, మణికంఠ స్వామి,బొడ్డు. మల్లయ్య, సత్యం, శ్రీను స్వామి, రాగం. నాగేశ్వరావు స్వామి,ఆర్య వైశ్య పెద్దలు గుర్రం. శేషగిరిరావు,కేతేపల్లి. భాస్కర్ రావు,అనుమోలు. సర్వేశ్వరరావు,నంబూరి. శ్రీనివాసరావు, బాబు, వేమిశెట్టి. శంకర్, సంతోష్,పసుమర్తి. మురళి, కిషోర్,తదితరులు పాల్గొన్నారు.



# భీమారం మండలం గొల్లవాగులో చేప పిల్లలు విడుదల చేసిన కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం బుధవారం కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి భీమారం మండలంలోని గొల్లవాగు ప్రాజెక్టులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లలను విడుదల చేసినారు అనంతరం మంత్రి మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం నూరు శాతం రాయితీపై అనంతరం రిజర్వాయర్లు, చెరువులు, వాగులు, గుంటల్లో ఉచితంగా చేప పిల్లలు విడుదల చేస్తుందని ప్రోటీన్ కావాలంటే చేపలు తినాలి అందులో న్యూట్రిషన్ ఉంటుందని. గొల్లవాగు ప్రాజెక్టును మా నాన్న కాకా వెంకటస్వామి ఆధ్వర్యంలో నిర్మించామని పేర్కొన్నారుజూబ్లీహిల్స్ లో మాత్యకారులు కాంగ్రెక్ పార్టీకి మద్దతు పలికారనిచెన్నూరులో మోడల్ ఫిష్ సెంటర్ను త్వరలోనే ఏర్పాటు చేస్తానని భీమారంలో సొసైటీ కోసం భవనాన్ని నిర్మించడం జరిగిందని అలాగే ఇంకా రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు మత్స్యకారులు పలు సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్లరు.ఫిష్ మార్కెట్ కావాలని విద్యుత్ లైన్స్ కావాలని అలాగే చెరువు పూడి చెట్లు తొలగించాలని కోరారు.సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# సఖి కేంద్రం మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో జడ్పిహెచ్ఎస్ పేనుకొండలోఅవగాహనకార్యక్రమం

ప్రజాగొంతుక /కేసముద్రం/ నవంబర్/ 12 సఖి కౌన్సిలర్ సరస్వతి గారు మాట్లాడుతూ మహిళలు బాలికలకు ఎలాంటి గృహహింసకి వేధింపులకు గురైన సఖి కేంద్రం చేత చేయబడే సహాయం గురించి వివరిస్తూ మహిళలకు వైద్యం. వసతి న్యాయపరమైన సహాయం ఉచితంగా



అందించబడుతుందని చెప్పారు మహిళలు బాలికలకు ఎలాంటి సమస్య ఉన్న 181 కి కాల్ చేయాలని చెప్పారు. సఖి న్యాయ సలహాదారు ఉష మాట్లాడుతూ బాధితులకు ఉచిత న్యాయ సహాయము అందించబడుతుందని వివరించారు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కేసముద్రం మండల ఎంఈఓ పెనుగొండ హెచ్ఎం యాదగిరి గారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మీ గ్రామంలో గాని మీ కుటుంబాలలో గాని ఎలాంటి గృహహింస జరిగిన బాల్య వివాహాలు జరిగిన సఖి కేంద్రం వాళ్లకి ఇన్ఫామ్ చేసి తగిన సహాయం పొందవచ్చు అని చెప్పారు. విద్యార్థిని విద్యార్థులకి అవగాహన కల్పించిన సఖీ కేంద్రం వారికి ఎంఈఓ గారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# అన్నారుగూడెంలో ఘనంగా

## శ్రీమంతాలు, అక్షరాభ్యాస కార్యక్రమాలు..

ప్రజాగొంతుక న్యూస్//సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మండలంలోని అన్నారుగూడెం అంగన్వాడిబి7 సెంటర్ లో బుధవారం శ్రీమంతాలు, అక్షరాభ్యాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు శ్రీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులకు నూతన వస్త్రాలు ధరించి ప్రత్యేక ఆకర్షణగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమానికి ఏసిడిపిఓ నవ్య, సూపర్వైజర్ సత్యవతి హాజరై మాట్లాడుతూ గర్భిణీలు, తల్లులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అధిక మోతాదులో పోషకాలు ఉండే పెరటి తోటలో పెంచే ఆకుకూరలను తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు గిరిజ, ప్రాథమికోన్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకటరమణ, ఏఎన్ఎం, అంగన్వాడి టీచర్ కోపెల మీనా కుమారి, ఆయా ఇన్నర్స, గర్భిణీలు బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.



# ఆశల పారితోషకం ఇవ్వని అధికారులపై చర్యలు తీసుకోండి

- సీఐటీయూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్బాలానగర్ పి హెచ్ సి పరిధిలోని వివి నగర్ (హైదర్ నగర్) సబ్ సెంటర్ లో పనిచేస్తున్న ఆశలకు ఏడు మందికి కావాలనే పారితోషాకాలు వెయ్యకుండా జీరో బిల్లు వేసి ఏడు మంది ఆశాల కడుపు కొట్టిన అధికారులు దీనిని సిఐటియు బాలానగర్ మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. పనికి తగ్గ పారితోషకం మంటూనే ఆశలకు పని తగ్గ వేతనం వెయ్యకుండా చేసిన పని ని కూడా చేర్చకుండా కక్ష కట్టి ఆశలకు పారితోషకం ఇవ్వకుండా చేశారు.ఇమ్యూనిటీ, ఆశ డేలకు హాజరు అయినా, సర్వే లు చేసిన ఎన్సిసి లు ఒక్కటి, రొండు, మూడు చేసిన జీతం వెయ్యం అని ఆశలను వేదిస్తున్న అధికారులు దీని పై ఉన్నత అధికారులు స్పందించి పారితోషకాలు వేయకుండా అడ్డుకున్న వారిపైన చర్యలు తీసుకోవాలని ఆశాల పని భారాన్ని తగ్గించాలని సీఐటీయూ డిమాండ్ చేస్తుంది.ఆశాలకు ఒకపక్క అధికారుల వేధింపులు, మరోపక్క ఈ నెల జీతం రాలేదని కుటుంబం నుంచి గొడవలు తీవ్ర మనవేదనలో ఆశాలు ఆశాలకు జాబ్ సీట్లో లేని పనులు మేము చేయమని మాట్లాడడంతో ఇలా పారితోషకాలు వేయకుండా ఆశాలను వేధిస్తున్నారని ఇలాంటి పునరావతమైతే బాలనగర్ పిహెచ్సి ముందు సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన,పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

# శ్రీ ఆది మహావిష్ణు స్వామి వారిని

## దర్శించుకున్న కొలను శ్రీనివాస్ రెడ్డి దంపతులు

చౌటుప్పల్(ప్రజా గొంతుక న్యూస్ ) చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామ పరిధిలోని శ్రీ ఆది మహావిష్ణు దేవాలయాన్ని అల్లాపురం గ్రామ మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాసరెడ్డి శిల్పా దంపతులు సందర్శించారు.శ్రీ ఆదిమహా విష్ణు స్వామివారిని దర్శించుకున్నారు.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ స్వామివారు ఉండే ఈ ప్రాంతం అంతా చాలా ప్రశాంతంగా, సుందరంగా దేవాలయం ప్రక్కనే పెద్ద చెరువు చాలా ఆహ్లాదకరంగా చూడముచ్చటైన పర్యాటక ప్రాంతంగా ఉంటుందని అన్నారు ఇక్కడికి కుటుంబంతో సహా పిల్లా పాపలతో ఈ ప్రాంతంలో గడిపినట్లైతే మానసిక



ప్రశాంతత మానసిక ఉల్లాసం కలుగుతాయని తన అనుభూతిని తెలియజేశారు.ఈ యొక్క ప్రాంతం అంతా కూడా భగవంతుని శ్రీమన్నారాయణ నామస్మరణతో మార్మోగుతూ ఉంటాయని అన్నారు. దేవాలయ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న దేవాలయ అధ్యక్షులు వరకాంతం జంగారెడ్డి కి ప్రత్యేక కృత్షతలు తెలియజేశారు.వీరితో పాటి హైదరాబాద్ నుండి మహిళా సోదరీమణులు పాల్గొన్నారు.




# ఫిజికల్ డైరెక్టర్ నేహా పర్వీన్ కు ఉత్తమ అవార్డు

జోగులాంబ గద్వాల, జిల్లా ప్రతినిధి నవంబర్ 12(ప్రజా గొంతుక):జోగులాంబ గద్వాల పట్టణంలోని ప్రభుత్వ మైనార్టీ గురుకుల కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న నేహా పర్వీన్ కు మంగళవారం ఉత్తమ అవార్డు అందజేశారు. ఉమ్మడి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో తెలంగాణ మైనార్టీ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులతో సన్మానించారు. అందులో భాగంగా గద్వాల పట్టణంలోని మైనార్టీ జూనియర్ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తున్న నేహా పర్వీన్ ఆర్.ఎల్.సి ఖాజా బాబుద్దీన్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. విద్యార్థులను మరింత క్రమశిక్షణతో తీర్చిదిద్దాలని సూచించారు. ఉత్తమ వార్డు అందుకున్న సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు నేహా పర్వీన్ కు అభినందనలు తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# మద్దూరులో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కుమారుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)నవంబర్:12::మద్దూరు,న్యూస్::జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కుమారుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా, బుధవారం మద్దూరు మండల కేంద్రంలో, మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేక మల్లేశం, ఎ.ఎం.సి వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ మాజీ కార్యదర్శి మారెళ్ళ భాస్కర్ రెడ్డి, మాజీ పాక్స్ చైర్మన్ కామెడీ రమేష్ రెడ్డి, సీనియర్ నాయకులు బోయిని శ్రీనివాస్, జీడికంటి సురేష్, డైరెక్టర్ బాలయ్య, మండల ఉపాధ్యక్షులు ముత్యాల మనోహర్, మండల కార్యదర్శి బూరుగు శంకర్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎర్రబచ్చల శ్రీకాంత్, మద్దూర్ టౌన్ శాఖ అధ్యక్షులు మహమ్మద్ షౌకత్ బాయ్, మండల సమైక్య కార్యదర్శి తోడంల భాస్కర్, గట్టు బాలనర్సయ్య, మద్దూరు యూత్ టౌన్ ప్రెసిడెంట్ కిషోర్, మహమ్మద్ ముంతాజ్, బచ్చల నర్సింలు, రామిరెడ్డి, మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని, రానున్న ముందస్తు రోజుల్లో మంచి రాజకీయ నాయకునిగా ఎదగాలని కోరుకున్నట్లు తెలియజేసి, కొమ్మూరి ప్రశాంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కితాబు.

రాష్ట్రంలోని ప్రసవాల్లో నల్గొండ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ముందంజ: (ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):ప్రసవాల ని ర్వహణలో నల్గొండ జిల్లాప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి రాష్ట్రంలోనే ముం దుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సి నిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవా రం ఆయన నల్లగొండ జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో 30 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రత్యేక వై కల్య గుర్తింపు కార్డుల జారీ కేంద్రా న్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్ర తినిధులతో మాట్లాడుతూ రాష్ట్రం లో ఉస్మానియా, గాంధీ తర్వాత ఎ క్కువగా ప్రసవాలు నిర్వహించే అ తిపెద్ద ఆస్పత్రిగా నల్గొండ జిజిహెచ్ పేరుపొందిందని, ప్రతినెల 700 నుండి 800 వరకు ప్రసవాలు చేయ డం జరుగుతున్నదని ఆయన తెలి పారు.గతంలో ఉన్న సదరం శిబిరం కేం ద్రంలో ఎలాంటి సౌకర్యాలు ఉండేవి కాదని, సౌకర్యాల లేమితో వైకల్యం కలిగిన వారు అనేక ఇబ్బందులను ఎదుర్కోవడాన్ని దృష్టిలో ఉంచు కొ ని 30 లక్షల రూపాయల వ్యయం తో నూతన భవనాన్ని నిర్మించి విక లాంగులకు కొత్త భవనంలో తాగు నీరు, టాయిలెట్స్, ర్యాంపు,ఇతర అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు.వైకల్యం కలిగిన వారు ఇక ప్రతివా రం ఎలాంటి ఇబ్బంది లేకుండా సర్టి ఫికెట్లు పొందవచ్చని అన్నారు. ఇ ప్పటివరకు దృవపత్రాలు రాని వా రికి ధ్రువపత్రాలు జారీ చేయడం జ రుగుతుందని, సదరం ధ్రువ ప త్రా ల ఆధారంగా పెన్షన్ రాని వారికి పె న్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు.నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి లో ఉన్న సౌకర్యాలు ఏ ఇతర ఆ స్పత్రిలో లేవని , ఆసుపత్రిలో అన్ని అధునాతన సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో భాగంగా ఇటీవలే బేబీ వార్డ్స్, లాప్రోస్కోపిక్ మిషన్ వంటివి ఏర్పాటు చేయడం జరిగిందని, రెండు, మూడు లక్షల రూపాయల విలువ చేసే ఆపరేషన్లు సైతం ఉచితంగా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో చేస్తున్నామని,ఇవి సద్వి నియోగం చేసుకోవాలని కోరారు.ఇంకా ఆసుపత్రికి అవసరమైన సౌ కర్యాలను కల్పిస్తామని, అవసరమై తే ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సహ కా రం అందిస్తామని చెప్పారు. ప్రసవా ల కోసం ప్రజలు ప్రైవేట్ ఆ స్పత్రుల కు వెళ్లకుండా ప్రభుత్వ ప్రధాన ఆ స్పత్రికి రావాలని, ఇందుకు ఆశ, అంగన్వాడీ, ఆస్పత్రికి సిబ్బంది, అంబులెన్స్ వాహనాల డ్రైవర్లు, డా క్టర్లు కృషి చేయాలని మంత్రి అ న్నారు.వైద్య సేవలలో నల్గొండ ప్ర భుత్వ ప్రధాన ఆసుపత్రిని రాష్ట్రం లోనే నంబర్ వన్ గా నిలపాలన్నదే త మ లక్ష్యమని అన్నారు. జిల్లా కలె క్టర్ ఇలా త్రిపాఠి, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, ఆర్ డి ఓ వై.అశో క్ రెడ్డి,జిల్లా ఆస్పత్రి సూపరింటెం డెంట్ అరుణ కుమారి, ఆర్ఎంవో, ఇతర అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు.

# రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,.

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా బుధవారం నస్పూర్ పోలీస్ స్టేషన్ ని రామగుండం కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పలు సూచనలు చేసినారు ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి భరోసా కల్పించాలి అని పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ నస్పూర్ పోలీస్ స్టేషన్ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్కు పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలికారు. పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది తో మాట్లాడి వారి విధులు, పనితీరు, సమస్లు అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనితీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధి గ్రామాలలో జరిగే నేరాల గురించి, సమస్యల గురించి ప్రజల జీవన విధానం గురించి, ఇక్కడ పరిస్థితిల గురించి, ముఖ్యమైన ప్రాజెక్టు లు గురించి అడిగి తెలుసుకున్నారు. రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ,డిసిలు, మిస్సింగ్, ప్రాపర్టీ నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ నిర్వహించాలి గ్రామాలను, కాలనీ లను సందర్శించి ప్రజలతో మమేకమై ప్రజల లో నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి సమస్య వినాల్సిన బాధ్యత ఉంది అని సీపీ అన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రోడ్ సేఫ్టీ కమిటీ లు ఏర్పాటు చేయాలి అన్ని శాఖల సమన్వయంతో బ్లాక్ స్పాట్లకు గుర్తింపు ఆ ప్రాంతాల్లో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ నెల 15 వ తేదీన జరిగే లోక్ అదాలత్ లో రాజీ పడదగిన కేసులు రాజి పడేవిధంగా ఇరువర్గాల వారితో మాట్లాడి రాజీ మార్గం రాజ మార్గం అని సూచించాలని తెలిపారు.తనిఖీల అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.ఈ తనిఖీల్లో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., ఏసీపీ ప్రకాష్, మంచిర్యాల రూరల్ సీఐ అశోక్ కుమార్, ఎస్.ఐ ఉపేందర్ పాల్గొన్నారు.



# ఉమ్మడి జిల్లాల స్థాయి క్రీడల పోటీల్లో లూర్దు మాత హై స్కూల్ విద్యార్థి అర్హత సాధించాడు నారాయణపురం గ్రామంతల్లాడమండలం,ఖమ్మంజిల్లా

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మండల లూర్దు మాత పాఠశాల విద్యార్థి %వీ% చరితేజ్ నారాయణపురంఅండర్ 14 100 మీటర్స్ బాయ్స్ రన్నింగ్ పోటీల్లో ద్వితీయ స్థానాన్ని సంపాదించి రాష్ట్రస్థాయి క్రీడ పోటీలకు అర్హత సాధించారు విద్యార్థి చరితేజ్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ ప్రసన్న గారు %రాజు% గొల్లమండల చలపతి రావు గారు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు లూర్దు మాత హై స్కూల్ నారాయణపురం తల్లాడ మండలం, ఖమ్మం జిల్లా




# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శంకర్.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)నవంబర్:12::మద్దూరు,న్యూస్:మండల కేంద్రంలోని నర్సాయపల్లి, గాగిళ్ళాపుర్, మద్దూరు, ధర్మారం, మర్మముల, రేబర్తి పలు గ్రామాలలో, ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను బుధవారం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడుతూ, ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని వారికి సూచించారు. అదేవిధంగా నిర్మాణమునకు సంబంధించి పూర్తి అవగాహన కల్పించి, లబ్ధిదారుల యొక్క సందేహములను నివృత్తి పరిచారు. లబ్ధిదారులు తమకు సంబంధించిన వివరాలను ఇందిరమ్మ వెబ్సైట్లో స్వయంగా తెలుసుకోవచ్చునని ఇందిరమ్మ ఇండ్ల ప్రభుత్వ వెబ్సైట్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహన్, సహాని ఏఈ హౌసింగ్ మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# కళ్యాణం లక్ష్మి చెక్కులుపంపిణీ చేసిన ఉబ్బువెంకటయ్యఆకులఇంద్రసేనారెడ్డి

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల ప్రకారం చౌటుప్పల్ వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ ఛైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి నలుగురికి మంజూరైన కళ్యాణం లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ తహసిల్దార్ మీరాబాయి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్, సీతారామచంద్రస్వామి దేవాలయం చైర్మన్ బొబ్బిళ్ళ మురళి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్ మాజీ కౌన్సిలర్లు,వార్డు అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ, సీనియర్ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక స్వావలంబన దిశగా మరో అడుగు

ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 12/, కొత్తగూడెం:సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా, జీకే ఓసీ మరియు వీకే కోల్ మైన్ ప్రాజెక్ట్లచే ప్రభావితమైన గ్రామాల మహిళల ఆర్థిక స్వావలంబన కోసం చేపట్టిన తేనెటీగల పెంపకపు ప్రాజెక్ట్ పురోగతిని సమీక్షించింది. ఈ సందర్భంగా మహిళా లబ్ధిదారులకు క్షేత్రస్థాయి శిక్షణ, తేనె తీసే కార్యక్రమాన్ని గరింపేట్లో నిర్వహించారు. సంస్థ సి ఎం%డ% ఎం డి ఎన్. బాలరాం (ఐఆర్ఎస్) మార్గదర్శకత్వంలో, జనరల్ మేనేజర్ ఎం. శాలెం రాజు ఆధ్వర్యంలో ఈ తేనెటీగల పెంపకం శిక్షణా కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. మనబ్ కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ, త్రిపుర సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 100 మంది మహిళలు దరఖాస్తు చేసుకున్నారు.ఇటీవల మూడు రోజుల సమగ్ర శిక్షణ పూర్తయిన అనంతరం, లబ్ధిదారులకు జీఎం చేతుల మీదుగా తేనెటీగల బాక్స్లు మరియు దానికి సంబంధించిన కిట్లను పంపిణీ చేశారు. నవంబర్ 12 గరింపేట్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, పంపిణీ చేసిన బాక్స్లను పర్యవేక్షించి, తేనెటీగల బాక్స్ నుండి సురక్షితంగా తేనెను ఎలా తీయాలో మనబ్ కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ నిపుణులచే ప్రత్యక్షంగా శిక్షణ ఇవ్వబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శాలెం రాజు మరియు జీఎం (ఎన్విరాన్మెంట్) బి. సైదులు ప్రసంగించారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ , "తేనెటీగల పెంపకం అనేది ప్రకృతికి, పంటలకు రక్షకుడితో సమానం. తేనె ఆరోగ్యకరమైన సహజ ఆహార పదార్థం మాత్రమే కాక, తేనెటీగల పరాగసంపర్కం ద్వారా వ్యవసాయ పంటల దిగుబడి పెరుగుతుంది. ఇది రైతులకు అధిక ఆదాయాన్ని అందిస్తుంది మరియు పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తుంది." అని అన్నారు. ఈ వ్యవసాయ పద్ధతి ప్రకృతితో మమేకమయ్యే ఒక సుస్థిర మార్గమని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ శిక్షణ ద్వారా మహిళలు తమ ఇళ్ల వద్దే తేనెటీగల పెంపకం చేపట్టి అదనపు ఆదాయం పొందగలరని, ఆర్థికంగా స్వావలంబన సాధించి, తమ కుటుంబాలను అభివృద్ధి చేయగలరని ఆయన ఆకాంక్షించారు. శిక్షణ పొందిన మహిళలు తప్పనిసరిగా కిట్ ధరించి తేనెను తీయాలని సూచించారు.మహిళల సందేహాలు, సూచనల కోసం మనబ్ కళ్యాణ్ వెల్ఫేర్ బృందం రాబోయే రెండేళ్లపాటు నిరంతర మార్గదర్శకత్వం మరియు సాంకేతిక సహాయాన్ని అందిస్తుందని, స్థానిక ప్రాంతంలో ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నారని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ మహిళలకు కేవలం ఉపాధిని మాత్రమే కాక, సుస్థిరత, గౌరవం మరియు ఆత్మవిశ్వాసంతో కూడిన జీవన విధానాన్ని అందిస్తుందని జీఎం విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జీఎం (ఎన్విరాన్మెంట్) బి. సైదులు, డీజీఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, ఎస్ఓఎం ఎన్విరాన్మెంట్ శ్రీ టి. సత్యనారాయణ, మేనేజర్ (ఫారెస్ట్రీ) రమణారెడ్డి, మేనేజర్ (ఫారెస్ట్) డేవిడ్ అభిలాష్, డీవై పీఎం జి. హరీష్, మనబ్ కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ శిక్షకులు మరియు లబ్ధిదారులైన మహిళా అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 13 నవంబర్ 2025




## అన్నా మెమోరియల్ హై స్కూల్ లో పచ్చదనం పరిశుభ్రత దినోత్సవం

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అన్నా మెమోరియల్ ఇన్నోటివ్ హైస్కూల్ నందు పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు గ్రీన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్నా మెమోరియల్ హై స్కూల్ చైర్మన్ చిన్నపరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రతి ఒక్కరూ తమ వంతు కృషిగా మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు గ్రీన్ డే సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు మరియు పాటలు పాడారు ఈ కార్యక్రమంలో విద్యార్థి విద్యార్థులు మరియు ప్రిన్సిపాల్ సునీత రాణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ వైద్య కళాశాల ఎం బి బి ఎస్ మొదటి సంవత్సరం 100 మంది విద్యార్థుల కోసం "వైట్ కోట్ సెరిమనీ" "కడవెరిక్ ఓత్" కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.

ప్రజాగొంతుక. న్యూస్ ప్రతినిధి. కరుణాకర్. కామారెడ్డి ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి నూతన విద్యార్థులకు వైట్ కోటు లను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు వైద్య వృత్తిలో నైతిక విలువలు, క్రమశిక్షణ, సేవాభావంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ వైద్య కళాశాల ఘనంగా నిర్వహించినందులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. వాల్య వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కుమారి , హీరమాన్ (అసిస్టెంట్ డైరెక్టర్ %-% అడ్మినిస్ట్రేషన్), అధ్యాపకులు, సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.



## తెలంగాణ పోలీస్ పీఆర్వో ల మూడురోజుల శిక్షణ శిబిరం

తెలంగాణ రాష్ట్ర డీజీపీ శ్రీ శివదర్ రెడ్డి చేతులమీదుగా సర్టిఫికేట్ అందుకున్న మహబూబాబాద్ జిల్లా పీఆర్వో కుశల్ కుమార్ కుందోజు. ప్రజాగొంతుక/ మహబూబాబాద్ /నవంబర్/ 12 డీజీపీ %ా=ా%లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలతో పోలీసులు కలిపే వంతెనలుగా పీఆర్వో లు వ్యవహరించాలి. ప్రతి సంఘటనలో పోలీస్ శాఖ నిజమైన ప్రతిఛాయను సమాజానికి చేరవేయడం మీ ప్రధాన బాధ్యత. మీ మాట, మీ రాత ప్రజల్లో విశ్వాసం కలిగించేలా ఉండాలి. సమాచారాన్ని సరిగ్గా, సమయానికి అందించడం ద్వారానే పోలీస్ శాఖ ప్రతిష్ట పెరుగుతుంది. సోషల్ మీడియా యుగంలో ప్రొఫెషనల్ కమ్యూనికేషన్ చాలా కీలకం అని పేర్కొన్నారు. అలాగే, పీఆర్వో లకు శిక్షణ ద్వారా పొందిన నైపుణ్యాలను ప్రాథమిక స్థాయిలో వినియోగించి పోలీస్ ప్రజల మధ్య అనుబంధాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి పోలీస్ అధికారులతో పాటు వివిధ జిల్లాల పీఆర్వో లు పాల్గొన్నారు



## జిల్లా కేంద్రంలోని నర్సంపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని

### పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.

కామారెడ్డి ప్రజాగొంతుక. న్యూస్. ప్రతినిధి. కరుణాకర్ బుధవారం నర్సంపల్లి గ్రామం లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు . ఈ సందర్భంగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాబ్ ఎంట్రీ చేయాలనీ,వెంట వెంటనే లారీలలో లోడ్ చేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. అన్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా రైతుల నుండి కొనుగోలు చేసిన అనంతరం ఎప్పటికప్పుడు లారీలలో లోడ్ చేయించి మిల్లులకు తరలించాలని, ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని అడిగి తెలుసుకున్నారు. తేమశాతం చెక్ చేయాలనీ, ప్రతిరోజూ సంబంధిత అధికారులు మండల అధికారులు కేంద్రాలను పర్యవేక్షించాలని ఆన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు టాబ్ ఎంట్రీ లు పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరను అందిస్తూ ఏ - గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు 2389 రూపాయలు, సాధారణ రకానికి 2369 రూపాయల చొప్పున కనీస మద్దతు ధర చెల్లించడం తో పాటు సన్న రకానికి అదనంగా 500 రూపాయల చొప్పున బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు . కలెక్టర్ వెంట సివిల్ సప్లై వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల క్యాంపస్ ను సందర్శించి, నిర్మాణ పనులను పరిశీలించిన

జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్. ప్రజాగొంతుక న్యూస్. ప్రతినిధి. కామారెడ్డి. కరుణాకర్. జిల్లా కేంద్రం లోని దేవునిపల్లి లో నూతనంగా నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాల క్యాంపస్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించి,నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించి, సంబంధిత శాఖాధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు ఈ సందర్భంగా నిర్మాణం లో ఉన్న మెడికల్ కాలేజి మొత్తం కలియ తిరుగుతూ ప్రధాన కళాశాల భవనం, బాలికల హాస్టల్, బాలుర హాస్టల్, డైనింగ్ హాల్ భవనాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. పనుల పురోగతిపై , వైద్య కళాశాలకు కావలసిన మంచి నీటి వసతి గురించి మిషన్ భగీరథ , మున్సిపల్ అధికారులను ఆదేశించారు మార్చి లోగా నాణ్యతతో కూడిన నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ మధుమోహన్, %=ఒదీ% ఈ ఈ మోహన్ మునిసిపల్ కమిషనర్ కామారెడ్డి, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

కామారెడ్డి ప్రజాగొంతుక. న్యూస్. ప్రతినిధి. కరుణాకర్. సమావేశంలో బూత్ లెవల్ ఏజెంట్ల (బి ఎల్ ఏ) నియామకం, స్పెషల్ ఇంటెన్సివ్ రీవిజన్ ఆఫ్ ఎలక్టోరల్ రోల్స్ (సార్) కార్యక్రమం, ఓటర్ అవేర్నెస్ , ఎథికల్ ఓటింగ్ అంశాలపై సమగ్రంగా చర్చించారు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ పార్టీకి చెందిన బూత్ లెవల్ ఏజెంట్లను నియమించి, ఓటరు జాబితా సవరింపు ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు జాబితాలో ఉండేలా, తప్పులు లేకుండా సవరించేందుకు బూత్ లెవల్ ఏజెంట్లు సమన్వయం చేయాలని సూచించారు. అలాగే ఓటర్లలో అవగాహన కల్పించేందుకు, ఓటు హక్కు పవిత్రతను కాపాడేందుకు, ఎథికల్ ఓటింగ్ పై ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. యువత, మహిళలు, కొత్తగా అర్హత పొందిన ఓటర్లు ఎన్నికల జాబితాలో తప్పనిసరిగా పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, ఎన్నికల విభాగ అధికారులు , తదితరులు పాల్గొన్నారు.




## ఎన్‌హెచ్‌ఎమ్ ఉద్యోగుల నిరసన రెండు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్

పెద్దపల్లి, నవంబర్ 12 (ప్రజా గొంతుక): పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి (జి.జి.హెచ్.) వద్ద బుధవారం మధ్యాహ్నం జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎమ్) కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు లంచ్ అవర్‌లో నల్ల రిబ్బన్లు ధరించి నిరసన చేపట్టారు. సెప్టెంబర్, అక్టోబర్ నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నర్సింగ్ ఆఫీసర్ సువర్ణ గ్రేసీ మాట్లాడుతూ ప్రతి నెల మొదటి తేదీనే వేతనాలు చెల్లించే విధానాన్ని అమలు చేయాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం విధానాన్ని ఎన్‌హెచ్‌ఎమ్ ఉద్యోగులందరికీ వర్తింపజేయాలని తెలిపారు. మహిళా సిబ్బందికి వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, ఎన్‌టీఈపీ విభాగంలో పనిచేస్తున్న వారికి పెట్రోల్ అలవెన్సులు గత 36 నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ మేనేజర్ సుశీల, నర్సింగ్ ఆఫీసర్లు నవీన్ కుమార్, రాధిక, మాధవి, జ్యోతి, వైష్ణవి, సపోర్టింగ్ స్టాఫ్ సరోజ, కవిత తదితరులు పాల్గొన్నారు...




## టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన.

అశ్వాపురం కేంద్రంలో: దీర్ఘకాలికంగా పెండింగ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/12 లో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని గొందిగూడెం ఆశ్రమ పాఠశాలలో మండల అధ్యక్షుడు క్రాంతి కిరణ్, మండల ప్రధాన కార్యదర్శి పి కృష్ణయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలోని ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్, బదిలీలు, ప్రమోషన్లు, అప్ గ్రేడేషన్, పీఎఫ్ అకౌంట్లు కేటాయించడం తదితరు సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే ఈ నెల 24న ఐటీడీఏ జిల్లా కలెక్టర్, వచ్చే నెల 12న కమిషనర్ కార్యాలయం వద్ద ఆందోళన చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ సభ్యులు, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు




## కామారెడ్డి జిల్లా మహిళా సమైక్య ఉత్పత్తుల లోగో ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.



ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్ బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తన ఛాంబర్ లో కామారెడ్డి జిల్లా మహిళా సమైక్య ఉత్పత్తుల లోగో ను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా మహిళా సమాఖ్య ద్వారా ఆయుర్వేద ఉత్పత్తుల మార్కెటింగ్ కామారెడ్డి జిల్లాలో మహిళా సమాఖ్య సంఘాల ద్వారా ఒక కొత్త శకానికి నాంది పలికారని ఆన్నారు. ఆరోగ్యం, ఆదాయం ఆనందం అనే నినాదంతో కామారెడ్డి మహిళా శక్తి అనే బ్రాండ్ తో ఆయుర్వేద ఉత్పత్తులు మార్కెటింగ్ చేయుటకు కామరెడ్డి జిల్లా సమైఖ్య మండల సమాఖ్యలు ముందుకు రావడం జరిగిందన్నారు . జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మహిళా సమాఖ్యలు మహిళా సంఘాలు ద్వారా ఉత్పత్తి కాబడిన అన్ని రకాలైన వస్తువులను కామారెడ్డి మహిళా శక్తి బ్రాండ్ తో మార్కెటింగ్ చేయడం జరుగుతుందని తద్వారా మహిళలని మార్కెటింగ్ ఆర్థిక అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. కామారెడ్డి మహిళా శక్తి బ్రాండ్ ద్వారా మొట్టమొదటిగా గ్రామీణ మహిళలకు ఉపయోగపడే నిత్యవసర వస్తువులను ఎటువంటి కెమికల్స్ లేనటువంటి విధంగా ఆయుర్వేద పద్ధతులతో తయారైన (8) రకాలైన వస్తువులను ఒక కిట్టు ను తయారుచేసి మహిళా సంఘ సభ్యులకు మార్కెటింగ్ చేయుటకు నిర్ణయించారనిఇందులో మొత్తం (8) రకాల వస్తువులను కేవలం 300/- రూపాయలకే అందించడానికి ప్రణాళికలు రూపొందించింది ముందుకు వచ్చి ఈ కార్యక్రమం చేస్తుందులకు జిల్లా కలెక్టర్ వారిని అభినందించారు రాబోయే రోజుల్లో చాలా రకాలైన ఉత్పత్తులతో మహిళలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంల. డి ఆర్. డి ఓ. సురేందర్, అదనపు డి ఆర్ డి ఓ. కే పి. విజయలక్ష్మీ, జిల్లా సమాఖ్య ఓబీ సభ్యులు రాజమణి, లక్ష్మి ఈసీ సభ్యులు, డీపీఎం లు, ఏపీఎం లు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# ఏం. పి. డి. ఓ. లతో కలెక్టర్ సమావేశం



కామారెడ్డి ప్రజాగొంతుక. న్యూస్ ప్రతినిధి కరుణాకర్ జిల్లాలోని వివిధ అభివృద్ధి పనుల తీరు పై మండల అభివృద్ధి అధికారి (%వీుణా%), లతో సంబంధిత అంశాల పై సమీక్షా సమావేశం బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కలెక్టరేట్ సమావేశ మందిరం లో అదనపు కలెక్టర్లు విక్టర్, మదన్ మోహన్, జడ్పీ సీఈవో చందర్, %ఎతీఎశీ% సురేందర్, %ఎజూశీ% మొగిలి లతో కలసి సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో గ్రామీణాభివృద్ధి, సంక్షేమ మౌలిక వసతుల రంగాలలో జరుగుతున్న పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం, %వీ+చీ=జు+ూ% కింద చేపట్టిన పనులు, ఇసుక పోత భూమి అభివృద్ధి, నర్సరీలు, పన్ను వసూలు, విపత్తు నిర్వహణ మరమ్మత్తు పనులు, మరియు కార్మిక సమీకరణ వంటి అంశాలపై సమీక్ష జరిగింది.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి మండల అభివృద్ధి అధికారి తమ పరిధిలోని పథకాలను సమయపాలనతో పూర్తి చేయాలని, పనుల నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పేదల సంక్షేమ పథకాలు ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి చేరేలా చూడాలని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు అధికారులు కృషి చేయాలని తెలిపారు.అలాగే, ఇందిరమ్మ ఇళ్ల పథకం - మార్కెట్ వర్క్ ఇన్ ప్రోగ్రెస్, చెకర్స్ ప్రోగ్రెస్, కన్వర్జెన్స్ వర్క్స్, %×ఎనూా, ణూ=%, పన్ను వసూలు పురోగతి, %ూజు=ూ% కార్యక్రమాల అమలు షెడ్యూల్ పై సమీక్ష నిర్వహించి గ్రామ స్థాయి అధికారులతో సమన్వయం సాధించి, పనులపై నిరంతర పర్యవేక్షణ చేయాలని ఎంపీడీఓలకు సూచించారు.సమావేశంలో %ణ=ణూా, ూజు=ూ, వీ+చీ=జు+ూ%, వ్యవసాయ, అటవీ రెవెన్యూ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో మినీ రైస్ మిల్ పనితీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి ప్రజాగొంతుక. న్యూస్ ప్రతినిధి. కరుణాకర్ బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మినీ రైస్ మిల్ పనితీరును పరిశీలించారు.మినీ రైస్ మిల్ యొక్క కార్యకలాపాలను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో ఇటువంటి యూనిట్లు ఏర్పాటు చేయడం ద్వారా రైతులు, స్థానిక మహిళా సంఘాలకు ఆర్థిక లాభం కలుగుతుందని, దీనిని ఒక ఎంటర్‌ప్రైజ్ గా అభివృద్ధి చేయాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.మినీ రైస్ మిల్ గంటకు సుమారు 250 కిలోల వడ్లను ప్రాసెసింగ్ చేసి బియ్యంగా మారుస్తుందని, దీనికి సింగిల్ ఫేస్ కరెంట్ సరిపోతుందని, అలాగే పాలిష్ స్థాయిని అవసరానికి అనుగుణంగా నియంత్రించే సదుపాయం ఉన్నదని వివరించారు.జిల్లా కలెక్టర్ ఈ సాంకేతిక పరిజ్ఞానం గ్రామీణ స్థాయిలో ఉపాధి అవకాశాలు సృష్టించగలదని, రైతు ఆదాయాన్ని పెంచడంలో దోహదం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సురేందర్, అడిషనల్. విజయలక్ష్మి , డీసీవ్ డి ఎస్ సి ఓ, డీపీఎం, అన్ని మండలాల ఏపీఎం లు పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలిసిన



-కే.టి దొడ్డి మండలం అశోక్ తెలంగాణ రాష్ట్రం జోగులాంబ గద్వాల జిల్లా కేటీ మండలానికి చెందిన అశోక్ ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ జగన్మోహన్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి గారిని బుధవారం రోజు తాడేపల్లి నివాసంలో పుష్పగుచ్చం అందించి మర్యాద పూర్వకంగా కలిశారు అనంతరం రెండు రాష్ట్రాల భౌగోళిక స్వరూపం పట్ల మాట్లాడుతూ.. రెండు తెలుగు రాష్ట్రాల పురోగతి అభివృద్ధి ప్రభుత్వాలపరంగా ఆరా తీసినట్టు తెలుస్తుంది.



## యక్షిత్ ను ఆశీర్వదించిన తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు .... కార్యక్రమంలో

### పాల్గొన్న స్థానిక నాయకులు, తల్లిదండ్రులు ...

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన కుదురుపాక రాంబాబు స్వాతి దంపతుల కుమారుడు చిరంజీవి కుదురుపాక యక్షిత్ కు పుట్టినరోజు వేడుకలు వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై చిన్నారి కుదురుపాక యక్షిత్ ను అక్షింతలు వేసి దీవించారు,నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఉన్నతమైన విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోని ఉన్నత స్థితిలో జీవించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు,ఆ పార్టీ గ్రామ యువజన నాయకులు పేరసాని నరసింహారావు, నాయకులు తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,యక్షిత్ తల్లిదండ్రులు రాంబాబు, స్వాతి ఉన్నారు.

# యూనివర్సిటీ సమస్యలపై మంత్రికి వినతి పత్రం



నల్గొండ జిల్లా ప్రతినిధి: ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:12 అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో స్థానిక నల్గొండలో రాష్ట్ర రోడ్లు,భవనాలు %ఁ% సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని కలిసి యూనివర్సిటీ సమస్యల పై మరియు నూతన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని వినతిపత్రం అందజేయడం జరిగింది.ముఖ్యంగా సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చెయ్యని కారణంగా ఫీజుల భారం విద్యార్థుల పై పడుతుందని.కావున వాటిని రెగ్యులర్ చేసి పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తోడ్పడుతూ,నూతన కోర్సులు (లా,ఫార్మసీ, బిఈడి,ఎంఈడి, జర్నలిజం) ప్రవేశపెట్టాలని కోరడం జరిగింది.అదే విధంగా నిత్యం వేలాది మంది విద్యార్థులు యూనివర్సిటీకి రాకపోకలు జరిపే సందర్భంలో నేషనల్ హైవే ఉన్న కారణంగా ప్రమాదాల బారిన పడుతున్నారని స్కై వాక్ ఏర్పాటు చెయ్యాలని కోరడం జరిగింది.అదేవిధంగా ప్లేస్మెంట్ లో భాగంగా యూనివర్సిటీ కి మల్టీ నేషనల్ కంపెనీస్ తీసుకొచ్చే విధంగా చొరవ తీసుకోవాలని కోరడం జరిగింది.వారు సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యక్షులు హనుమాన్,కార్యదర్శి మోహన్,యూనివర్సిటీస్ కో-కన్వీనర్ మౌనేష్,ఉపాధ్యక్షులు విజయ్,సూర్య విద్యార్థి నాయకులు సంపత్,నరసింహ,సుధీర్,సతీష్,అజయ్,దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

ధాన్యం అమ్మిన రైతులకు ఖాతాల్లో వెంటనే డబ్బులు జమ చేయాలిరైతు సంఘం జిల్లా నాయకులు మోహన్ పటేల్రైతు సంఘం నూతన మండల కమిటీ ఎన్నికకామారెడ్డి/సదశివనగర్. ప్రజాగొంతుక. కరుణాకర్.సదాశివనగర్ మండల కేంద్రంలో మండల స్థాయి రైతుల సమావేశం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన దొడ్లే మోహన్ పటేల్ మాట్లాడుతూ గత 30 రోజులకు పైగా ఐకెపి కేంద్రంలో వరి దాన్యము తెచ్చుకొని రైతులు కొనుగోలు కోసం ఎదురుచూస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వము ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యముకు వెంటనే డబ్బులు వారి వారి ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వానికి సూచించారు. రైతులు ఆరుగాలం కష్టపడి వేలాది రూపాయలు అప్పులు చేసి పంట పండిస్తే అధిక వర్షాలతో పంట దెబ్బతిని ఉన్న కాస్త వరి ధాన్యాన్ని మార్కెట్లోకి తెస్తే కొనే నాధుడే లేదని ఆవేదన వెలిబుచ్చారు. రైతులు ధాన్యాన్ని మార్కెట్లకు తెచ్చి కొనుగోలు కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ఇప్పటికే రైతులు మార్కెట్లకు తెచ్చిన ధాన్యాన్ని నిలువ చేసుకోవడానికి సరైన వసతులు లేక పలుమార్లు తడిసి ఇబ్బందులు పడ్డారని, ధాన్యం నిలువ కోసం ఒక్కొక్క రైతు 10 నుంచి 15వేల రూపాయలు ఖర్చు మరియు ఆరబెట్టడానికి ఒక్క దగ్గర పోయడానికి కూడా కూలీలకు ఖర్చు చేయవలసి వస్తుందని ఇంత చేసిన వెనువెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసే పరిస్థితి లేదని అన్నారు. మార్కెట్ కు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ప్రభుత్వం, అధికారులు తీవ్రమైన నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా తెచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి ధాన్యాన్ని అమ్మిన రైతులకు వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని లేనిచో పెద్ద ఎత్తున రైతుల చేత ఆందోళన చేపడుతామని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ కృష్ణంరాజు గంగాధర్ స్వామి దశరథ్ రాములు శ్రావణ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.రైతు సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక మండల అధ్యక్షులుగా గడ్డం శ్రావణ్ రెడ్డి కార్యదర్శిగా పబ్బా దశరథం పటేల్ ఉపాధ్యక్షులుగా సంజీవ్ పటేల్,నరేష్ సహాయ కార్యదర్శులుగా రజనీకాంత్, రాములు కోశాధికారిగా భాస్కర్ రెడ్డి మరియు 16 మంది సభ్యులతో మండల కమిటీ ఏర్పాటు చేయడమైనది



# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో దోపిడీని అరికట్టాలని ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా

చౌటుప్పల్:( ప్రజా గొంతుక న్యూస్) తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ ను సందర్శించి రైతు సమస్యలను ఈ సందర్భంగా అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం ఆర్డీఓ కు వినతి సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి,చీర్క అలివేలు మాట్లాడుతూ ఆరు కాలాలు కష్టపడి పండించిన పంటకు మిల్లర్లు అధికారులు కుమ్మక్కై ఏ గ్రేడ్గా ఉన్న ధాన్యాన్ని బి గ్రేడ్ గా రాయడం శోచనీయమన్నారు. రైతులు మండల వ్యాప్తంగా కోట్ల రూపాయల నష్టపోతారని గతం రైతాంగం వరి కోతలు పెట్టాక మండల వ్యాప్తంగా ఉన్న 16 సెంటర్లలో ఎకరాకు 22 నుండి 30 బస్తాలు కొట్టు పోయాయని ఇకనైనా ప్రభుత్వం అధికారులు మరియు ఆర్డీవో సందర్శించి రైతాంగాన్ని ఏ గ్రేడ్ వచ్చిన ధాన్యాన్ని అదేవిధంగా రాసి రైతాంగని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఎండి పాషా రైతు సంఘం మండల అధ్యక్షులు చీర్క సంజీవరెడ్డి రైతు సంఘం మున్సిపల్ కార్యదర్శి ఆకుల ధర్మయ్య అధ్యక్షులు బొద్దు అంజిరెడ్డి కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాగిరి కిష్టయ్య నాయకులు పొట్ట శ్రీను యాట ముత్యాలు సత్తిరెడ్డి కొంతమ్ యాదిరెడ్డి చెన్నగోని మల్లేశం పడమటి యాదిరెడ్డి జొన్నకంటి దేవయ్య కొత్త నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# డీఎస్పీ అధ్వర్యంలో కార్డన్ సెర్చ్....

మనోహరాబాద్ 12నవంబర్(ప్రజా గొంతుక) మెదక్ జిల్లా మనోహరబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా వాహనాల రిజిస్ట్రేషన్,డ్రైవింగ్ లైసెన్స్,ఐడెంటిటీ వివరాలను పరిశీలించి,సరైన పత్రాలు లేని 67 టూ-వీలర్లు,4 ఫోర్-వీలర్లను సీజ్ చేసారు.గ్రామంలోని అన్ని వీధులు,ఇళ్లు,షాపులు,అనుమానాస్పద ప్రదేశాలను పూర్తిగా తనిఖీ చేయడం జరిగింది.అలాగే అనుమానాస్పద వ్యక్తుల వివరాలు సేకరించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు,కదలికలు గమనించిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.మత్తు పదార్థాల వినియోగం,సైబర్ మోసాలు,గృహహింస,మహిళలపై వేధింపులు వంటి నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని,కావలసిన అన్ని పేపర్లు దగ్గర ఉంచుకోవాలని,బయట రాష్ట్రాల వాళ్ళకి ఇండ్లు అద్దెకు ఇచ్చే ఇంటి యజమానులు తప్పకుండా వారి ఆధార్ కార్డులు తమ వద్ద ఉండాలన్నారు.సైబర్ క్రైమ్స్ పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని,పోలీసులు ఎల్లప్పుడూ ప్రజల రక్షణ,శాంతి భద్రత కోసం కట్టుబడి ఉన్నారని వివరించారు.ఈ కార్యక్రమంలో సీఐ రంగకృష్ణ,ఎస్ఐ సుభాష్ గౌడ్ తో పాటు ఎస్ఐలు,కానిస్టేబుల్ లు,ఆర్మ్ రిజర్వ్ సిబ్బంది పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# బీసీల ధర్మ పోరాట. విజయవంతం చేయండి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/12(జై బీసీ .జై సమానత్వం)బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42% రిజర్వేషన్‌లు అమలు చేయాలని, ఇందుకోసం రాజ్యాంగ సవరణ చేయించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వత్తిడి తీసుకురావాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ?అష్టాంగ ఆందోళనలు. కార్యక్రమాలు జరుగుతున్నాయి.ఈ క్రమంలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో నవంబర్ 13వ తేదీ (గురువారం) నబీసీల ధర్మ పోరాట దీక్షలువిజయవంతంగా నిర్వహించడానికి అన్ని వర్గాల బీసీ నాయకులు, సంఘాలు, విద్యార్థులు, యువజనులు, మహిళా బీసీ సంఘాలు, ఉద్యోగ సంఘాలు అందరూ ఏకమవ్వాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం జేఏసీ కార్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌ఛార్జి బుర్ర సోమేశ్వర్ గౌడ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీసీ జేఏసీ నాయకులు, బీసీ సంఘాలు, పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బీసీ ప్రజలు అందరూ మణుగూరు మండలంలో జరిగే ఈ దీక్షలో పాల్గొని దీక్షను విజయవంతం చేయాలని ప్రత్యేక పిలుపునిచ్చారు.

.బీసీలకు చట్టబద్ధమైన హక్కుగా 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి. ఇది మామూలు డిమాండ్ కాదు. సమాజ న్యాయం కోసం చేసే ధర్మ పోరాటం! ఈ పోరాటం బీసీల గౌరవం కోసంఈ దీక్ష సమానత్వం కోసం.ఈ కార్యక్రమం మన హక్కుల సాధన కోసం.13-11-2025 (గురువారం) మణుగూరు మండల కేంద్రంలోబీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించబడే బీసీల ధర్మ పోరాట దీక్ష లో అందరూ పాల్గొని విజయవంతం చేయండి! బుర్ర సోమేశ్వర్ గౌడ్...

# బి టి పి ఎస్ ఉద్యోగుల ఔదార్యం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లో ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/12బి టి పి ఎస్ ఉద్యోగుల ఆధ్వర్యంలో మణుగూరు మండలంలోని తిర్లాపురం పంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం నాడు బి టి పి ఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. బి టి పి ఎస్ చీఫ్ ఇంజనీర్ భూక్య బిచ్చన్న ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో ముచటిస్తూ, బి టి పి ఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ టీం గత మూడు సంవత్సరాలుగా ప్రత్యేక చొరవతో పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తోందనీ అట్టి సేవా కార్యక్రమాలలో భాగంగా తిర్లాపురం ప్రాథమిక పాఠశాలలో సుమారు వందమంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేయడం అట్టి కార్యక్రమానికి తనను ముఖ్యఅతిథిగా ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారు విద్యార్థుల బాధ్యతను కూడా ఈ సందర్భంగా ఆయన గుర్తు చేస్తూ,చదువును ఇష్టంగా చదువుకోవాలని , కష్టంగా అనిపించుకోకూడదన్నారు. సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలనీ. మంచి చదువుతో తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలనీ ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ టీం సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు





## ఘనంగా కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి

# జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం తమ ప్రియతమ నాయకుడు జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తనయుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు అభిమానులు, నాయకులు, కార్యకర్తల మధ్యన అంగరంగ వైభవంగా, ఘనంగా జరిగాయి. బచ్చన్నపేట చౌరస్తాలో టపాసులు పేల్చి, భారీ ర్యాలీ నిర్వహించి కేకులు కట్ చేపించి అభిమానులు కార్యకర్తలు నాయకులు ఘనంగా నిర్వహించారు. బచ్చన్నపేట చౌరస్తా వద్ద మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న ఆధ్వర్యంలో వారి జన్మదినం సందర్భంగా హెల్త్ క్యాంప్ నిర్వహించి అభిమానాన్నిచాటుకున్నారు .బచ్చన్నపేట మండల కేంద్రంలో మండల ఇంచార్జ్ బండ కింది హరిబాబు గౌడ్ అధ్యక్షతన మాజీ ఎంపిటిసి మహమ్మద్ మసూద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొడవటూర్ సిద్దేశ్వర స్వామి సన్నిధిలో బ్రాహ్మణ ఉత్తములచే ఆశీస్సులు అందించారు. సిద్దేశ్వర స్వామినీ దర్శించుకుని, బచ్చన్నపేట పాత బస్టాండ్ నుండి ర్యాలీగా కాంగ్రెస్ శ్రేణుల మధ్య చౌరస్తా చేరుకొని కాంగ్రెస్ కుటుంబ కార్యకర్తలు ఏర్పాటు చేసినటువంటి కేక్ కట్ చేశారు. అనంతరం శ్రీనివాస గార్డెన్లో జరిగిన సమావేశంలో కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ బచ్చన్నపేట మండల ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ఏ సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలన్నారు. వెంటనే పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తానన్నారు. తన జన్మదిన వేడుకలు బచ్చన్నపేటలో జరుపుకోవడం చాలా సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న, బచ్చన్నపేట మండలం ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, జిల్లా సందీప్, జంగిటివిద్యనాథ్ , జిల్లా రాజేశ్వర్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి ,యూత్ అధ్యక్షులు ఎద్దు హరీష్, మండల ఉపాధ్యక్షులు మట్టి బాలరాజు,గిద్దెల రమేష్, ఇజ్జగిరి రాములు, డైరెక్టర్లు నిమ్మ కరుణాకర్ రెడ్డి, సూత్రపు రామకృష్ణ, పెనువెల్లి వెంకన్న, నాయకులు జ్యోతిభాస్కర్, దతరపు నరేష్ , రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కావ్యశ్రీ రెడ్డి ,మండల మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి ,కిసాన్ సెల్ నిదిగొండ శ్రీనివాస్, పిన్నింటి నారాయణరెడ్డి ,పట్టణ అధ్యక్షులు మహాత్మ చారి ,గుర్రపు బాలరాజ్, అంబల ఆగయ్య గౌడ్, కోక్కలకొండ బాబు, అఖిల్ మాల, సోషల్ మీడియా కన్వీనర్ కొంక కనకరాజ్, అన్ని గ్రామాల అధ్యక్షులు,మాజీ ఎంపీటీసీలు ,మాజీ సర్పంచులు, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు మాజీ వార్డ్ మెంబర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉచితంగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం పశువులకు సీజనల్ వ్యాధులు సోకకుండా పాడి రైతులు శ్రద్ధ వహించాలని,పశువులను కాపాడుకోవడం మన బాధ్యత అని బచ్చన్నపేట మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎం నాగప్రసాద్ అన్నారు. బచ్చన్నపేట మండలం, బసిరెడ్డిపల్లి గ్రామంలో జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా ఆవులకు,గేదెలకు సుమారు 310 పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ గత నెల 15వ తేదీ నుంచి రేపటి రోజు 14 వరకు అన్ని గ్రామాల్లో పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఉచితంగా వేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లోకి వచ్చే పశు వైద్య సిబ్బందికి సహకరించి, కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎం నాగ ప్రసాద్, జూనియర్ వెటర్నరీ అధికారి ఎండి నజిరుద్దీన్. లైవ్ స్టాక్ అసిస్టెంట్ ఎం శ్రీధర్, బాబు గోపాల మిత్రులు వై ఆంజనేయులు ,విజయ డైరీ చైర్మన్ ఎద్దు ఆంజనేయులు, సెక్రెటరీ కే బిక్షపతి ,పాడి రైతులు వి లింగారెడ్డి, ఆర్ అయ్యాలం ఆర్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



# కొమ్మూరి ప్రశాంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

## తెలియజేసిన పోతుల రాములు యాదవ్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తనయుడుకొమ్మూరు ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.శ్రీనివాస ఫంక్షన్ హాల్లో వారికి శాలువలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలను కాంగ్రెస్ పార్టీ నాయకులు సామాజికవేత్త, పోతుల రాముల యాదవ్ తెలియజేయడం జరిగింది . వీరి వెంట కోక్కలకొండ బాబు, ఉత్తరపు లాజర్,దత్రపు నరేష్ ,రేణిగుంట సత్యనారాయణ ,నీలపాపయ్య, లింగయ్య ,శ్రీపతి అనిల్ కుమార్ , నర్మెట బాలరాజు ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా....

## ఉచిత వైద్యశిబిరంఏర్పాటుచేయించినమద్దికుంటరాధ




ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం, లింగంపల్లి గ్రామంలో, డిఎన్ఎస్ న్యూస్ ఛానల్ , పిఎసిఎస్ వైస్ చైర్మన్ మద్దికుంట రాధ, ముస్త్యాల దామోదర్, పోతుగంటి శ్రీనివాస్, ఆధ్వర్యంలో ఆర్విఎం హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరంలో బిపి, షుగర్, కంటి పరీక్షలు, చెవి, ముక్కు గొంతు, వరిబీజము బీజ కట్టు, గడ్డలు కనుతులు, థైరాయిడ్ గడ్డలు, గర్భసంచికి సంబంధించిన సమస్యలు మరియు చర్మ సమస్యలు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలను వైద్యుల ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి, మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామంలో ఏర్పాటు చేసినందుకు పిఎసిఎస్ వైస్ చైర్మన్ మద్దికుంట రాధ కి ప్రత్యేక ధన్యవాదాలు ప్రజలు తెలియజేశారు.